https://epaper.tharangalu.in
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
04 మార్చి, 2026
సంపుటి 128
సంచిక 3
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com







కుల్ల పావని - యాకాంతం వెంకట్రావు పల్లె
గ్రామ సర్పంచ్ వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
04, మార్చి,32026
సంపుటి : 10
సంచిక : 127
పేజీలు : 8.00
వెల : 5.00




## తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి

- ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

## ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు

- మోడీ తీరుతో దిగజారుతున్న భారత్ ప్రతిష్ట
- ఇరాన్‌పై ఏకపక్ష దాడులు, అలాగే ఇతర మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాలి.
- మోడీ తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ




# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో
# ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం



- వార్డు సభ్యులు మొదలు మేయర్ల వరకు అందరూ పాల్గొనాల్సిందే
- జిల్లా కేంద్రాల్లో వారికి మెటీరియల్‌లో ఒకరోజు శిక్షణ
- సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి
- సోలార్ విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన
- ప్రతి పథకానికి ఫేస్ రికగ్నేషన్ ద్వారా అమలు
- సాంకేతికతో అనర్హులను గుర్తించాలి మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి
- 99 రోజుల ప్రణాళికపై పలు సూచనలు
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

హైదరాబాద్,తరంగాలు
99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములను చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణకార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వారి విధులు, బాధ్యతలకు సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు ప్రింటెడ్ మెటీరియల్ వారికి అందించాలన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ' ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమానికి సంబంధించిన ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సులో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేంనరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు.పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

# పరస్పర దాడులతో
## దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

- ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు
- టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబుల దాడి
- కొత్త రక్షణ మంత్రి సెయిద్ మాజిద్ అల్-రేజా హతమైనట్లు ప్రకటన
- ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి

మిగతా 2లో



టెహ్రాన్,తరంగాలు
ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. సోమవారం రాత్రి పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన,

## వైయస్ జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



తాడేపల్లి, తరంగాలు
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను వైయస్ జగన్‌కు అందజేసి, వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు.

వైయస్ జగన్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.

# విద్యావ్యవస్థలో మార్పులపై
# ప్రజలకు అవగాహన

- ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయాలి
- 99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి
- ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లా వీడి రావద్దు
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లుల చెల్లింపు
- గామస్థాయి నుంచి ప్రజాప్రతినిధుల భగస్వామ్యం ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్,తరంగాలు రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్దిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశర చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల



మిగతా 2లో

## ఇంద్రకీలాద్రిపై 6నుంచి కుంభాభిషేకం

### సిఎం చంద్రబాబుకు ఆహ్వానం



విజయవాడ, తరంగాలు
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ఈ నెల 6 నుంచి 8 వరకు కుంభాభిషేక మహోత్సవం జరగనుంది. ఈ మహోత్సవానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఆలయ అధికారులు ఆహ్వానం అందజేశారు. మంగళవారం దుర్గా దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధా కృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్..

- మిగతా 2లో పేజిలో

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో
# ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం



సిఎం మాట్లాడుతూ ..సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి. వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ బదులు సోలార్ పంప్ సెట్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి.. సోలార్ మోటార్లతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఇళ్లపైన సోలార్ ప్లాంట్లు అమర్చుకోవడం.. సోలార్ విద్యుత్ వాడుకోవటం తో పాటు గ్రిడ్ కు కనెక్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయంపై అన్ని గ్రామాల్లో విద్యుత్ శాఖ అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, వార్డు సభల్లోనూతనంగా ఇచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సుప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్లబ్దిదారులవివరాలు తెలియజేయాలి. వాటితో గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి కలిగిన లబ్దిని ప్రజలకు వెల్లడించాలని సిఎం కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వమెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఇతర స్థానిక వైద్య సంస్థలుప్రభుత్వమెడికల్కళాశాలలకేరిఫర్ చేయాలి.. మెడికల్ కళాశాలల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, వైద్య విద్యార్థులు, వైద్యులు, ప్రొఫెసర్లు ఉన్నారు.. వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వపథకం లబ్దిదారుల ముఖ గుర్తింపు చేపట్టాలి.. అర్హులకు కచ్చితంగా లబ్ది జరగాలి. అదే సమయంలోఅనర్హులు లబ్ది పొందకూడదు. ఆసరా పింఛన్లలో ముఖ గుర్తింపు చేపట్టడంతో 3 లక్షల మంది అనర్హుల పేర్లు తొలగించగలిగాం అని అన్నారు. సాంకేతికతను సరిగా వినియోగించుకోకపోవడంతోనే ఇంత పెద్ద సంఖ్యలో అనుచిత లబ్ది పొందారు. రవాణా శాఖ డాటా ఆన్‌లైన్ పూర్తి చేయాలి. పాఠశాలలుబస్సులు, ఇతరవాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలుసక్రమంగాని ర్వహించాలి. ఆర్టీసీ బస్సుడ్రైవర్లతో పాటు లారీలు, ఇతరసర కురవాణావాహనాలడ్రైవర్లకు కంటిపరీక్షలునిర్వహించాలి. ఎక్కువ సంఖ్యలో డ్రైవర్లు కలుసుకునే చోట్లనే ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి పరీక్షలునిర్వహించాలి..రహదారులపై భారీ స్థాయిలో గుంతలు, ప్రమాదంజరిగేస్థలాలవివరాలు తెలుసుకునేందుకు వాట్సాప్ నంబర్ ను రవాణా శాఖ ఇవ్వాలి. ఆ నంబర్‌కు వచ్చే సమాచారం ఆధారంగా అక్కడ మరమ్మతులు చేపట్టడం, ఇతరజాగ్రత్తలుతీసుకోవడం చేయాలని సిఎంసూచించారు. ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ సర్వీసు రోడ్ల వెంట భారీగా చెత్త, ఇతర నిర్మాణ వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. వ్యర్థాలను తీసుకువచ్చే వాహనాలను పట్టుకొనిజరిమానాలు విధించాలి. కేసులు పెట్టాలి. ఓ ఆర్ ఆర్ ఏజెన్సీని బాధ్యులను చేయాలన్నారు. మధ్యాహ్నభోజన ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించాలి. పిల్లలకు పోషకాహారం అందాలి.

# పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవ డంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది. దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. కాగా, ఇరాన్ దాడులపై ట్రంప్ మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి. సుదీర్ఘమైన దాడులకు తాము సిద్ధమని, తొలుత నాలుగు, ఐదు వారలు అనుకున్నప్పటికీ అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగించే సత్తా కూడా తమకుందని చెప్పారు.

తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స్' వెల్లడించింది. రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్-రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా ఇంతకుముందు డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు. ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని నటాంజ్ అణు శు



ద్ధి కేంద్రంపై దాడి జరిగినట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ఈ దాడిని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ధ్రువీకరించింది. దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించామని, నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద స్టక్చురల్ డ్యామేజ్ జరిగిందని తెలిపింది. ఫెసిలిటీ ప్రవేశద్వారం వద్ద ఉన్న భవంతులకు నష్టం జరిగినట్టు కనిపిస్తోందని పేర్కొంది. అయితే రేడియేషన్ లీక్ అయిన సంకేతాలు ఏమీ లేవని వెల్లడించింది. ఇజ్రాయెల్ గత ఏడాది ఇరాన్‌పై 12 రోజుల పాటు దాడి జరిపింది. ఆ దాడిలో నటాంజ్ అణుశుద్ధి కేంద్రానికి భారీ నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అమెరికా సైతం నటాంజ్, మరో రెండు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. తాజాగా మరోసారి నటాంజ్ న్యూక్లియర్ సైట్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసినట్టు ఐఏఈఏలో ఇరాన్ రాయబారి ఆదివారంనాడు వెల్లడించారు. అయితే దీనిని ఐక్యరాజ్యసమితి అణు నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాస్సీ తోసిపుచ్చారు. దాడి జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యం లేదన్నారు. వాస్తవ సమాచారం కోస ఇరాన్ న్యూక్లియర్ రెగ్యులేరటీ అథారిటీని సంప్రదిస్తున్నట్టు చెప్పారు. నుంచి ఇంతవరకూ 787 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్ అధికారులు తెలిపారు.

### ఇంద్రకీలాద్రిపై 6నుంచి కుంభాభిషేకం



సీఎంక్యాంప్ కార్యాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందజేశారు. అర్చకులు స్వామివార్ల చిత్రపటం, ప్రసాదం అందజేసి.. సీఎంకు ఆశీర్వచనాలు అందించారు. అలాగే విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరిగే కుంభాభిషేక మహోత్సవానికి మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వానం అందించారు అధికారులు. కుంభాభిషేకానికి రావాల్సిందిగా లోకేశ్‌కు దేవస్థానం అర్చకులు, పాలకవర్గం ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు. గమ శాస్త్రాల ప్రకారం 12 ఏళ్లకు ఒకసారి ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేకం నిర్వహిస్తారు. ఈ మహా కుంభాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 6 నుంచి 8 వరకు మూడు రోజుల పాటు జరిగే మహా కుంభాభిషేకానికి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది.

### రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు



హైదరాబాద్,మార్చి 3 రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్మకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు.

పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు





న్యూఢిల్లీ,మార్చి 3
అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల వివాదంపై ప్రధాని మోడీ మౌనం ప్రపంచంలో భారత్ ఖ్యాతిని దిగజారుస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం పేర్కొన్నారు. ప్రపంచక్రమాన్ని నిర్వచించడానికి ఒక మార్గంగా దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై ప్రధాని మోడీ మాట్లాడాలని, సమాధానం చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్ష దాడులతో పాటు, ఇతర మధ్యప్రాచ్య దేశాలపపై ఇరాన్ దాడులను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసిన సంగతి తెలిసిందే. అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల మధ్య పెరుగుతున్న వైరుధ్యాలు సున్నితమైన ప్రాంతాన్ని తీవ్ర సంఘర్షణ వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటిమంది భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. ఇరాన్‌పై ఏకపక్ష దాడులు, అలాగే ఇతర మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాలి. ఘర్షణలు మరింత ఘర్షణలకు దారితీస్తాయి. చర్చలు మరియు సంయమనం శాంతికి ఏకైక మార్గం అని అన్నారు. భారతదేశం నైతికంగా స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ చట్టం మరియు మానవుల ప్రాణాలను కాపాడుకోవడంలో మనం స్పష్టంగా మాట్లాడే ధైర్యం కలిగి ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమాధికారం మరియు వివాదాల శాంతియుత పరిష్కారాన్ని సూచిస్తుంది. అది స్థిరంగా ఉండాలని అన్నారు. మధ్యప్రాచ్యం సంఘర్షణపై ప్రధాని మోడీ మాట్లాడాలని పునరుద్ఘాటించారు. ప్రపంచ క్రమాన్ని నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యను సమర్థిస్తారా అని ప్రధాని మోడీని నిలదీశారు.

## తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి

హైదరాబాద్,మార్చి 3 అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు.ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్

ఇన్వెస్ట్‌మెంట్( ఃూంఃూఅఎ) పథకం కింద వడ్డీ రహిత ఋణాల ఎగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు.

## విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన

భాగస్వామ్యం ఉండాలి. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనాపరమైన సంస్కరణలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు. కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ పని తీరు మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ఈ గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను పరుగులు పెట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. 99రోజుల పాటు జిల్లాను విడిచి వెళ్లొద్దని సీఎం ఆదేశించారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు.. సీఎస్ కె.రామకృష్ణారావు అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోందన్నారు. జిల్లాల్లో బాగా పని చేసిన కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశర చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుంది. అయిదు దశల్లో 99 రోజుల పాటు జరిగే కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తున్న ప్రణాళిక శాఖ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ,ఏప్రిల్ 16న మండల స్థాయిలో , మే 2న నియోజకవర్గ స్థాయి , మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని ఆ శాఖ వెల్లడించింది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక నిర్వహించనున్నట్లు తెలిపింది. 10 వివిధ థీమ్‌లతో శాఖల వారీగా 99 రోజుల కార్యక్రమం ఉంటుందని వివరించింది. మొదటి థీమ్‌లో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ , రెండవ థీమ్‌లో ఆరోగ్యం 3లో అరైవ్.. అలైవ్, 4లో సంక్షేమం , 5లో పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట, 6లో రైతు సంక్షేమం.. వ్యవసాయంపై కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. 7లో విద్య, 8లో యువత.. క్రీడలు, 9లో మహిళలు , 10వ థీమ్‌లో పర్యావరణంపై సమావేశాలు జరుగుతాయని తెలిపారు.

## ఇల్లందులో రెండో రోజుకు చేరిన--రిలే నిరాహార దీక్షలు




ఇల్లందు ప్రతినిధి మార్చి3,( తరంగాలు): ఇల్లందు మండలం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు రెండో రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగ్గెల రామస్వామి, మండల నాయకులు పొడు గు రాంబాబు మాట్లాడుతూ,ఇల్లందు మండల పరిధిలోని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీకి చెందిన గోగ్గెల ఆదిలక్ష్మి వైఫ్ ఆఫ్ గోగ్గెల రామస్వామి కి 588 సర్వే నెంబర్ లో 5 ఎకరాలు గవర్నమెంట్ భూమిని అసైన్మెంట్ చేసి పట్టా ఇచ్చినట్టు అక్రమ దారులపై ఏజెన్సీ చట్టం ప్రకారం ఎల్. టి.ఆర్ నమోదు చేసి,రెవెన్యూ డివిజనల్ అధికారి కొత్తగూడెం తీర్పు ఇచ్చిన, నేటికీ ఇల్లందు తాసిల్దార్ పంచనామ చేసి స్వాధీనం చేయకపోవడం వెనక అంతర్యం ఏమిటో అంటూ ప్రశ్నించారు. పిఓ కోర్టు, ఆర్డీవో కోర్టు నుండి ఆర్డర్లు వచ్చిన వారు ఇల్లందు మండలంలో అనేకులు ఉన్నారని.అందులో కొంతమంది మాత్రమే బయటికి రాగలిగారని తెలిపారు. మచ్చ సమ్మక్క పూబెల్లి, చీమల అనసూర్య పూబెల్లి,బిజ్జ నరసయ్య 4.7 ఎకరాలు , ఇల్లందు స్టేషన్ బస్తీకి చెందిన కోడెం వెంకయ్య 6.30 ఎకరాలు ,గోగ్గెల రాజా 2 ఎకరాలు, పూసం లక్ష్మి 10 ఎకరాలు, నాయకులగూడెం కల్తి వినోద్, మొండితోగు గ్రామానికి చెందిన ఈసాల రాంబాబు, ఈసాల కాంతమ్మ10 ఎకరాలు, ఇవే కాకుండా బాలాజీ నగర్, సుభాష్ నగర్, సుదిమళ్ళ, బొజ్జయిగూడెం పంచాయతీలో ఎల్.టి. ఆర్ కేసులు వేసి ఆర్డర్లు వచ్చి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన.వాటిపై పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న ఇల్లందు తహసిల్దార్ తీరు ఎలా ఉందంటే, హక్కులు ఆదివాసీలైతే ఆరగింపు అధికారులై అన్నట్టుగా ఉందన్నారు. జడ్జిమెంట్ వచ్చిన భూములపై సర్వే నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిరక్షరాసులైన ఆదివాసీల పట్ల చిన్న చూపుతో చీదరిస్తున్నారని తెలిపారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి ఆర్డర్లు ఉన్న భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని. తాసిల్దార్ వ్యవహార శైలి పై చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో హైదరాబాద్ మానవ హక్కుల కమిషనర్ కు, ట్రైబల్ కమిషనర్ కు, ఢిల్లీ మానవ హక్కుల కమిషనర్,ట్రైబల్ కమిషనర్ కు కంప్లైంట్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంజ కిరణ్ కుమార్, కల్తి మల్లయ్య, చీమల నరసింహారావు, బిజ్జ నరసయ్య, సనప కృష్ణమూర్తి, సూరపాక హనుమంతు, చీమల మల్లేష్, భూ నిర్వాసితులు ఉన్నారు.

## ఇల్లందులో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం



ఇల్లందు ప్రతినిధి మార్చి3,( తరంగాలు): ఇల్లందు పట్టణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్.డి. ఓ కరుణాకర్ చారి మాట్లాడుతూ, జిల్లాలో ఇల్లందు ప్రాంతం అటవీ విస్తీర్ణ కోల్పోయిన జాబితాలో ఉందని దీనిని పునరుద్ధరించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అంతరించిపోతున్న వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్. ఓ చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాతః కాల నిత్య అభిషేక అర్జిత పూజలు

సంగెం మార్చి03 తరంగాలు మండల కేంద్రంలోని ఉన్న శ్రీ గంగభవాని సంఘమేశ్వర స్వామి దేవాలయం, శ్రీ రామలింగేశ్వర కుంటపల్లి లో గల దేవాలయాలలో మంగళవారం నాడు ఆలయాల అర్చకులు నాగార్జున శర్మ వారి చేత కేతు గ్రస్త చంద్ర గ్రహణం ఉన్నందున ప్రాతః కాల నిత్య అభిషేకం అర్జిత పూజలనునిర్వహించి గ్రహణం ఉన్నందున 9:00 గంటలకు నిలిపివేయడం జరిగింది ఈ





గ్రహణం సందర్భంగా మాఘ, పుబ్బ నక్షత్రములు సింహ రాశి, కర్కాటక రాశి వారు ఈ గ్రహనాన్ని చూడకూడదు ఈ గ్రహణం మధ్యాహ్నం3:20 నిమిషాలనుండి 7:00 గంటలవరకు గ్రహణ సమయం అయిపోయాక గృహమును శుద్ధి చేసుకొని తల స్నానం చేసి దేవతార్చన చేసుకొని తెలిపారు ధాన్యాలు,చంద్రుని వెండి బింబం,దానము చేయవలెనని అర్చకులు, తెలిపారు

### ఎం.పీ.పీ.ఎస్. బలరాం నగర్

## స్కూల్ లో విద్యార్థులేఉపాధ్యాయులైన వేళ



కల్వకుర్తి మార్చ్ 3 తరంగాలు ప్రతినిధి

కల్వకుర్తి పట్టణంలోని బలరాం నగర్ కాలనీలో ఉన్న ఎం.పీ.పీ.ఎస్. బలరాం నగర్ స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.పాఠశాలలో విద్యార్థులేఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది.మంచి బోధనోపకరణాలతో ఆకర్షనీయంగా బోధన నిర్వహించడం జరిగిందని పాఠశాల స్కూల్ హెడ్ మాస్టర్ ఆర్.శ్రీనివాసులు తెలిపారు.ఎం.పీ.పీ.ఎస్. బలరాం నగర్ స్కూల్ లో ఒక్కరోజు పాఠశాల హెచ్.ఎం.గా కే.రమ్య. ఎం.ఈ. ఓ.గా కే.కార్తీక్ లు బాధ్యతలు నిర్వహించడంజరిగింది.అనంతరం ప్రతిభ కనబరిచిన నూతన ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల కాంప్లెక్స్ హెచ్.ఎం. శ్రీమతి ప్రసున పాల్గొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి నసిమ పాఠశాల ఉపాధ్యాయులు ఏం.జ్యోతి. కే.పర్వతాలు. ఎం.ఉమాదేవి విద్యార్థులువారితల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గల్లీలో హోలీ సంబరాలు

### సాంప్రదాయంగా హోలీ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి. 03, తరంగాలు:కులం, మతం తారతమ్యాలు లేకుండా స్నేహ బంధాన్ని పెంచే ఈ హోలీ రంగుల హరివిల్లు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, కుటుంబ భారాలను మరిచిపోయి, స్నేహాన్ని స్నేహితులను గుర్తు చేసుకుంటూ అందరితో మమేకమై జరుపుకునేదే ఈ హోలీ. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతిలో కేసముద్రం విలేజ్లో మహిళలు అత్యంత ఉత్సాహంగా గల్లీ మొత్తం హోలీ సంబరాలు జరుపుకున్నారు. ప్రతిరోజు ఒంటింటికే పరిమితమై ఇంట్లో ఉన్నవారందరి అవసరాల నిమిత్తం క్షణం తీరిక లేకుండా ఇంట్లో పనులలో నిమగ్నమై ప్రతిరోజు అలసిపోయి ఉంటారు. ఈ హోలీ పండుగ రోజు ఆ గల్లీలో





మహిళలు వారి ఆనందాలకు ఆకాశమే హద్దుగా అన్నట్టుగా ఎంతో ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ రంగులు చల్లుకుంటూ అందరితో స్నేహభావంగా పలకరించుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఈ రంగుల హోలీ పండుగ ఎంతో ఉత్సాహంగా జరుపుకున్న ఈ గల్లీలో మహిళలు మంగళవారం చంద్రగ్రహణం ఉండడంతో వారి ఆనందాలకు కాస్త అంతరాయం కలిగినట్టుగా నిరుత్సాపడ్డారు ఉన్న ఈ కొద్ది సమయంలో వారు సంవత్సరం కాలం సరిపోయేలా ఆనందాలు పంచుకున్నారు వీరి ఆనందాలు ఇలాగే సంవత్సరం కాలం పాటు వీళ్ళ జీవితాల్లో కొనసాగాలని మరొక్కసారి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహకరించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



కల్వకుర్తి మార్చి 3 తరంగాలు ప్రతినిధి

కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహాయసహా కారాలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ను కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్న మాల ఆనంద్ కుమార్ కోరారు. సోమవారం కౌన్సిలర్ లతో కలిసి పూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కల్వకుర్తిలో నెలకొన్న సమస్యలపై విన్నవించారు. అదే విధంగా ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణ సముదాయలను పెంచాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ లు మబ్బు రామరాజు,కుడుముల చంద్రకాంత్ రెడ్డి,గణేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు,చిన్న, నాయకులుమబ్బు శవులు, పంబళ్ల కుమార్,బంగారి,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, ఏనుగొండ శ్రీను, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో 100 రోజుల ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు

### జిల్లా ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మార్చి 3: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం "హెల్త్ మిషన్ -- 100 డేస్ క్యాంపెయిన్" కార్యక్రమాన్ని ఈ నెల 4వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఉ మేజిస్ట్రేట్ అంకిత్ మరియు జిల్లా వైద్య ఉ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆధ్వర్యంలో దశల వారీగా అమలు చేయనున్నారుమొదటి దశలో భాగంగా మార్చి 4 నుండి మార్చి 31 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శిశు వైద్యుడు, స్త్రీ రోగ నిపుణుడు, జనరల్ ఫిజీషియన్, దంత వైద్యుడు, కంటి నిపుణుడు, ఎముకల వైద్య నిపుణుడు వంటి ఆరు మంది నిపుణుల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అలాగే జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలను =దీూఖ బృందాలు సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు మరియు కౌన్సెలింగ్ నిర్వహిస్తాయిరెండవ దశలో ఏప్రిల్ 1 నుండి 15 వరకు ఆసాంక్రమిక వ్యాధులపై స్క్రీనింగ్, చికిత్స, రిఫరల్ మరియు ఫాలోఅప్ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు జిల్లాలో క్యాన్సర్ రిజిస్ట్రీ ఏర్పాటు చేయనున్నారు. డిస్ట్రిక్ట్ క్యాన్సర్ కేర్ సెంటర్ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్, చికిత్స మరియు ఫాలోఅప్ కార్యక్రమాలు నిర్వహిస్తారుమూడవ దశలో ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు సంక్రమణ వ్యాధులపై స్క్రీనింగ్ మరియు ప్రజారోగ్య సిద్ధత చర్యలు చేపడతారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని హీట్ స్ట్రోక్ రూమ్‌లను కూడా ప్రారంభించనున్నారునాలుగవ దశలో మే 16 నుండి జూన్ 9 వరకు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎనిమిది స్పెషలిస్ట్ క్లినిక్స్ ఏర్పాటు చేసి తృతీయ స్థాయి ఆసుపత్రులపై భారం తగ్గించే చర్యలు తీసుకుంటారురాష్ట్ర బాల స్వాస్థ్య



కార్యక్రమం జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలను రాష్ట్ర బాల స్వాస్థ్య కార్యక్రమం బృందాలు సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తాయి.అదనంగా 100 రోజుల పాటు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్య ప్రొఫైలింగ్ నిర్వహించి 30 రకాల ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయనున్నారు. అలాగే ఆరోగ్య కేంద్రాల ప్రమాణీకరణ కార్యక్రమాలు కూడా అమలు చేయబడతాయి.జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు జిల్లా వైద్య ఉ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తెలియజేశారు


వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, జనహృదయనేత,
ఇచ్చిన మాటకు కట్టుబడే మీ వ్యక్తిత్వ,
నమ్మిన వారికి అండగా నిలిచే మీ నైజాం,
నా రాజకీయ మార్గదర్శి, మమ్మల్ని ముందుండి నడిపించే అధినేత..
వర్ధన్నపేట నియోజకవర్గ
శ్రీ KR. నాగరాజు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
అబ్బిడి రాజిరెడ్డి
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట
ఎద్దు సత్యనారాయణ
మండల కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట
పోశాల వెంకన్న గౌడ్
జిల్లా కాంగ్రెస్ నాయకులు